ఆర్థిక సహకారం... నాఫ్తా, యూరోపియన్ యూనియన్

అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాల మధ్య ప్రాంతీయ వాణిజ్య ఒప్పందాలు ఇటీవల కాలంలో పెరిగాయి. ప్రపంచ వాణిజ్యంలో ప్రస్తుతం సుమారు 50 శాతం ట్రేడింగ్ బ్లాక్స్ మధ్యే జరుగుతోంది. అమెరికా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను ఇజ్రాయెల్, కెనడాతోపాటు ప్రపంచంలోని 30 దేశాలతో చేసుకుంది. ప్రపంచ సరళీకరణ విధానం పట్ల అసంతృప్తితో ఉన్న దేశాలు ప్రాంతీయ గ్రూపింగ్‌ల పట్ల ఉత్సాహం చూపిస్తున్నాయి. ఆర్థిక సహకారం (Economic Integration) ముఖ్య ఉద్దేశ్యం వాణిజ్య అడ్డంకులను తొలగించు కోవడంతో పాటు ఆయా ప్రాంతాలలో విచక్షణ పూర్తిగా తొలగించడం. ఇటు వంటి ప్రాంతీయ గ్రూపింగ్‌ల ద్వారా అల్పాభివృద్ధి దేశాలకు అధిక ప్రయోజనాలు కలుగుతాయి.

ప్రపంచ వ్యాప్తంగా దేశాలు అంతర్జాతీయ వాణిజ్య ప్రాధా న్యాన్ని గుర్తించి వాణిజ్య అడ్డంకులను తొలగించుకోవడానికి అనేక చర్యలు తీసుకొన్నాయి. ఆర్థిక సహకారం,స్వేచ్ఛా వాణిజ్య విధానం అవలం భించే దేశాల మధ్య వాణిజ్య పటిష్టతకు దోహదపడుతుంది. ప్రాంతీయ వాణిజ్య ఒప్పందాలు దేశాల మధ్య ఆర్థిక సహకారవృద్ధికి తోడ్పడతాయి. ప్రాంతీయ వాణిజ్య ఒప్పందాల స్వభావం, స్థాయిని బట్టి వీటిని నాలుగు కేటగిరీలు గా విభజించవచ్చు.

1) స్వేచ్ఛా వాణిజ్య ప్రాంతం (Free Trade Area):

స్వేచ్ఛా వాణిజ్య ప్రాంతంలోని సభ్య దేశాల మధ్య వాణిజ్య అడ్డం కులు ఉండవు. ప్రతి సభ్యదేశం సభ్యత్వం లేని దేశాలతో తమ వాణిజ్య విధానాల ద్వారా వాణిజ్యాన్ని నెరపుతాయి.

2) కస్టమ్స్ యూనియన్ (Customs Union):

కస్టమ్స్ యూనియన్‌లో సభ్య దేశాల మధ్య ఏ విధమైన అంతర్గత వాణిజ్య అడ్డంకులు ఉండవు. తమ దేశాల మధ్య అంతర్గత అడ్డంకుల ను తొలగించుకోవడంతో పాటు సభ్య దేశాల నిర్దిష్టమైన బహిర్గత అడ్డంకులను గుర్తిస్తుంది.

3) కామన్ మార్కెట్:

ఈ మార్కెట్‌లో సభ్య దేశాల మధ్య స్వేచ్ఛా వస్తు ప్రవాహం కొనసాగడమే గాక ఉత్పత్తి కారకాలైన శ్రామికులకు, మూలధనానికి పూర్తిగా గమనశీలత ఉంటుంది.

4) ఎకనమిక్ యూనియన్:

ఈ సమాఖ్యలోని దేశాలు అభిలషణీయమైన ద్రవ్య, కోశ విధానాలతో తమ కార్యకలాపాలు కొనసాగిస్తాయి. పూర్తిగా రూపుదిద్దుకున్న ఈ సమాఖ్య కేంద్రబ్యాంకు ఏర్పాటు చేసుకోవడంతో పాటు, ఒకే కరెన్సీ, ఒకే విధమైన ఆర్థిక లక్ష్యాలను కలిగి ఉంటాయి.ఇటువంటి సమాఖ్యకు 'యూరోపియన్ యూనియన్'ను ఉదాహరణగా తీసుకోవచ్చు.

ఉత్తర అమెరికా స్వేచ్ఛా వాణిజ్య మండలి (NAFTA)

మెక్సికో, అమెరికా, కెనడాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం చేసుకొన్న



నేపథ్యంలో నాఫ్తా 1993లో ఏర్పాటయింది. జనవరి 1, 1994లో పై మూడు దేశాల మధ్య వాణిజ్యాన్ని ప్రోత్సహించ డానికి నాఫ్తా తన కార్యకలాపాలు ప్రారంభించింది. అనేక అమె రికా కంపెనీలు మెక్సికో కర్మాగారాలు, ఇతర వ్యాపారాలపై దీర్ఘ కాల పెట్టుబడులు పెట్టాయి. దేశాల మధ్య వాణిజ్య అడ్డంకులు తొలగిన తర్వాత మెక్సికో ఎగుమ తులు పెరిగాయి. వస్తు సేవలు, పెట్టుబడులకు సంబంధించి అన్ని విధాలైన అడ్డంకులను ఈ మూడు దేశాల మధ్య తొలగించడమే నాఫ్తా ముఖ్య లక్ష్యం. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలతో పాటు శ్రామిక ప్రమా ణాలు, పర్యావరణ ప్రమాణాలు పెంపొందించడం కూడా నాఫ్తా తన లక్ష్యాలుగా తీసుకొంది.

వాణిజ్య సరళీకరణను నాఫ్తా సాధించగలిగింది. అమెరికా, కెనడా తో పాటు అమెరికా, మెక్సికోల మధ్య వాణిజ్యం వేగంగా పెరిగింది. అమెరికా, కెనడాల మధ్య వాణిజ్య సంబంధాల పెరుగుదల ప్రపంచం లోనే అతి పెద్దదిగా భావించవచ్చు. అమెరికా ఎగుమతులకు మెక్సికో రెండో అతి పెద్ద మార్కెట్‌గా నిలవడంతో పాటు కెనడా, జపాన్ తర్వాత అమెరికా మార్కెట్‌కు తన వస్తువులను సరఫరా చేయడంలో మూడో స్థానంలో నిలిచింది. నాఫ్తా ఒప్పందం తర్వాత మెక్సికోలో విదేశీ పెట్టుబడులు గణనీ యంగా పెరిగాయి. నాఫ్తా బయట ఉన్న కంపెనీలు కూడా మెక్సి కోలో పెట్టుబడులు పెంచాయి.

యూరోపియన్ సమాఖ్య (EU)

యూరోపియన్ ఆర్థిక సమాఖ్య లేదా యూరోపియన్ సమాఖ్య ప్రాంతీయ ఆర్థిక సహకార పథకం నేపథ్యంలో విజయవంతమైన సమాఖ్యగా భావించవచ్చు.1957లో రోమ్ ఒప్పందం ద్వారా జనవరి 1, 1958న మొదట ఆరు దేశాలతో (బెల్జియం, ఫ్రాన్స్, ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీ, ఇటలీ, లక్సెంబర్గ్, నెదర్లాండ్స్) ఈ సమాఖ్య ఏర్పాటయింది. రోమ్ ఒప్పందం (Rome Treaty) ప్రకారం ప్రతి దేశం తప్పనిసరిగా ఈ నిబంధనలు పాటించాలి.

- దిగుమతి సుంకాలు, కోటాలు లాంటి వాణిజ్య అడ్డంకులు తొలగించాలి.
- ప్రపంచంలోని మిగతా దేశాల నుంచి చేసుకొనే దిగుమతులకు సంబంధించి ఒకే విధమైన అంతర్గత దిగుమతి సుంకాల

విధానాన్ని పాటించాలి.

- సమాఖ్య దేశాలలో ఉత్పత్తి కారకాలకు పూర్తిగమనశీలత ఉండాలి.
- వ్యవసాయం, రవాణాకు సంబంధించి ఒకే విధమైన విధానాన్ని అవలంబించాలి.

1973లో బ్రిటన్, డెన్మార్క్, ఐర్లాండ్‌లు చేరడంతో ఈ సమాఖ్య విస్తరించింది. గ్రీస్ 1981లో సభ్యత్వం పొందింది. 1986 జనవరి 1న స్పెయిన్, పోర్చుగల్‌లు సభ్యదేశాలయ్యాయి. తర్వాత ఆస్ట్రియా, ఫిన్‌లాండ్, స్వీడన్ చేరికతో ఈ సమాఖ్య స భ్యత్వం 15కు పెరిగింది. ఎస్టోనియా, లాత్వియా, లిథూనియా, పోలెండ్, చెక్‌రిపబ్లిక్, స్లోవక్ రిపబ్లిక్, హంగరి, స్లోవేనియా, సైప్రస్, మాల్టాల చేరికతో మే 1, 2004 న సమాఖ్య మొత్తం సభ్యత్వం 25కు పెరిగింది. ఈ పది దేశాల జనాభా యూరోపి యన్ యూనియన్‌లో 15 శాతం కాగా మొత్తం ప్రాంతంలో వీటి వాటా 19 శాతం. బల్గేరియా, రొమేనియా 2007లో సభ్యత్వం పొందటంతో యూరోపియన్ యూనియన్‌లో సభ్య దేశాలు 27కు పెరిగాయి.

ఇండియా – యూరోపియన్ యూనియన్ వాణిజ్యం:

యూరోపియన్ యూనియన్‌లో భారత్‌తో అతి పెద్ద వ్యాపార భాగ స్వాములుగా బ్రిటన్, జర్మనీ, బెల్జియం, ఫ్రాన్స్‌లు నిలిచాయి. వస్త్రా లు, జౌళి, తోలు సంబంధిత ఉత్పత్తులు, ఇంజినీరింగ్ వస్తువులు, రసాయనాలు, సముద్ర ఉత్పత్తులు, సానబట్టిన వజ్రాలను భారత్ యూరోపియన్ యూనియన్‌కు ఎగుమతి చేస్తుంది. డైరీ ఉత్పత్తులు, వంట నూనెలు,మూలధన వస్తువులు, అల్యూమినియం, కాపర్ ఉత్ప త్తులు, సింథటిక్ రబ్బర్, ఫోటో, సినిమాటోగ్రఫీ వస్తువులను భారత్ దిగుమతి చేసుకుంటుంది. సాంకేతిక పరిజ్ఞానం, పెట్టుబడులు, అభి వృద్ధి సహాయాన్ని ఈ దేశాల నుంచి భారత్ పొందుతుంది. ఈ దేశాల కు సంబంధించి భారత్ ఎగుమతుల ప్రగతి చెప్పుకోదగినంతగా లేదు. ధరలలో పోటీతత్వం, నాణ్యత తక్కువ లాంటివి భారత్ ఎగు మతులకు ప్రతిబంధకాలుగా ఉన్నాయి. యూరోపియన్ యూనియన్ 100 దేశాలతో వాణిజ్య సంబంధాలు నెరపుతూ పోటీతత్వంతో కూడు కున్న మార్కెట్‌గా అవతరించింది. యూరోపియన్ యూనియన్ మొత్తాన్ని ఒక యూనిట్‌గా పరి గణించినపుడు భారత్‌లో అతి పెద్ద వ్యాపార భాగస్వామిగా ఈ యూనియన్‌ను భావించవచ్చు. భారత్ ఎగుమతుల విలువ ఈ యూనియన్‌తో 1970–71లో రు.282 కోట్లు కాగా 2006–07లో రూ.1,30,872 కోట్లకు చేరుకుంది. భారత్ దిగుమ తుల విలువ 1970–71లో రూ.320 కోట్లు కాగా 2006–07లో రూ. 2,03,885 కోట్లకు చేరుకుంది. భారత్ అంతర్జాతీయ స్థాయిలో తన పోటీతత్వాన్ని పెంచుకోనట్లయితే వర్తక లోటు, చెల్లింపుల శేషంలో లోటు ఇంకా ఎక్కువగా పెరిగే అవకాశం ఉంది. జపాన్, దక్షిణ–తూర్పు ఆసియా దేశాలు యూరోపియన్ యూనియన్‌లో తయారీ లేదా అసెంబ్లింగ్ యూనిట్ల ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నాయి. ఈ దిశగా భారత్ కృషి చెప్పుకోదగిన విధంగా లేదు.

అభివృద్ధి చెందుతున్న దేశాల మధ్య ఆర్థిక సహకారం:

త్వరితగతిన ఆర్థికాభివృద్ధి సాధించడం ద్వారా అభివృద్ధి చెందిన దేశా లతో వాణిజ్యాన్ని పటిష్టపరచుకొని బేరమాడే శక్తిని పెంపొందించు కోవడానికి అభివృద్ధి చెందుతున్న దేశాల మధ్య ఆర్థిక సహకారం ఆవ శ్యకతను నిపుణులు నొక్కి చెప్పారు. అభివృద్ధి చెందుతున్న దేశాల మధ్య ప్రాంతీయ ఒప్పందాలు మొత్తం ప్రాంతీయ ఒప్పందాలలో 30 నుంచి 40 శాతం వరకు ఉన్నాయి. ఒక్క ఆఫ్రికాలోనే 18 వాణిజ్య ఒప్పందాలు ఉన్నాయి. అల్పాభివృద్ధి దేశాల మధ్య సహకారం రెండు విధాలైన వాణిజ్య సమస్యలను పరిష్కరిస్తుంది.

- ఇతర దేశాలతో స్వేచ్ఛా వాణిజ్యాన్ని పెంపొందిస్తుంది. ఒకే స్థాయి లో అభివృద్ధి జరిగిన దేశాల మధ్య వాణిజ్యం వల్ల అవి సమానంగా పోటీ పడగలుగుతాయి.
- అభివృద్ధి చెందిన దేశాల ఆర్థిక శక్తితో సంబంధం లేకుండా వాణి జ్యానికి మార్గం సుగమమవుతుంది.

అభివృద్ధి చెందుతున్న దేశాల ముఖ్య లక్ష్యం ఆర్థికాభివృద్ధి సాధిం చడమే. ఆర్థిక సహకారం వల్ల ఒనగూరే ప్రయోజనాలు అభివృద్ధి చెందిన,అభివృద్ధి చెందుతున్న దేశాల మధ్య ఒకే విధంగా ఉన్నప్పటికీ కొంత ముఖ్యమైన తేడా కనిపిస్తుంది. అల్పాభివృద్ధి దేశాలు ఎక్కువ లబ్ధి పొందే అవకాశాలు కనిపిస్తు న్నాయి. పారిశ్రామిక ప్రత్యేకీకరణ పొందటంతో పాటు ఇతర సభ్యదేశాలతో వాణిజ్య సంబంధాల వలన అల్పాభివృద్ధి దేశాలు వనరుల పంపిణీలో సమర్థతను పెంపొందించు కోగలవు.

అల్పాభివృద్ధి దేశాలలో స్వదేశీ మార్కెట్ అభివృద్ధి చెందక పోవ డానికి తక్కువ తలసరి ఆదాయం, జనాభా సంఖ్య తక్కువగా ఉండ డం కారణం. దీని వలన పారిశ్రామికీకరణ తక్కువగా ఉండి అంత ర్గత, బహిర్గత ఆదాయాలను ఈ దేశాలు పొందలేక పోతున్నాయి. అల్పాభివృద్ధి దేశాల మధ్య ఆర్థిక సహకారం పెంపుదలకు అనేక అడ్డం కులు ఎదురవుతున్నాయి. అవి

- రాజకీయపరమైన సమస్యలు, ప్రభుత్వాలు తమ స్వేచ్ఛ, సార్వ భౌమత్వం, స్వయంప్రతిపత్తిని త్యాగం చేయడానికి సిద్ధంగా లేకపో వడం. ఆసియా, ఆఫ్రికా ప్రాంతంలోని అభి వృద్ధి చెందుతున్న దేశాల మధ్య సరిహద్దు వివాదాలు ఎక్కువగా ఉండటం.
- ఆర్థిక స్థోమతలో దేశాల మధ్య అసమానతలు ఉండడం వలన ఆర్థి క సహకారం వలన పొందే లబ్ధి దేశాల మధ్య పంపిణీ విషయం లోను అసమానతలకు దారితీయగలవని ఈ దేశాలు భావించడం.
- అనేక అల్పాభివృద్ధి దేశాల ముఖ్య ఆదాయ వనరులైన కస్టమ్స్ సుంకం ద్వారా రాబడి తగ్గుతుందనే భావన ఈ దేశాలలో ఆలోచన రేకెత్తించడం ఆర్థిక సహకారానికి అవరోధంగా మారింది.

ముఖ్యాంశాలు:

- అమెరికా 1980 దశకం మధ్యలో ఇజ్రాయెల్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని చేసుకుంది.
- యూరోపియన్ యూనియన్ జనవరి 1, 1958న

ప్రారంభమయింది.

- భారత దేశం యూరోపియన్ యూనియన్‌కు, వస్త్రా, జౌళి, తోలు సంబంధిత ఉత్పత్తులు, ఇంజనీరింగ్ వస్తువులు, సముద్ర ఉత్పత్తులు, రసాయనాలను ఎగుమతి చేస్తుంది.
- యూరోపియన్ యూనియన్ నుంచి భారత్ మూలధన వస్తువులు, డైరీ ఉత్పత్తులు, అల్యూమినియం, కాపర్ ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటోంది.
- ఉత్తర అమెరికా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం జనవరి 1, 1994న జరిగింది.
- దక్షిణ తూర్పు ఆసియా దేశాల సమాఖ్య (ASEAN) 1967లో ఏర్పాటయింది
- దక్షిణ ఆసియా స్వేచ్ఛా వాణిజ్య సమాఖ్య (SAFTA) 1985లో రూపొందింది.
- 1950లో 'Customs Union Issue'అనే గ్రంథాన్ని రాసింది– జాకబ్ వైనర్
- 2006 – 07లో ప్రపంచ వాణిజ్యంలో బెల్జియం వాటా 2.4 శాతం.
- ఆఫ్రికాలో మొత్తం 18 వాణిజ్య ఒప్పందాలు జరిగాయి.
- అల్పాభివృద్ధి దేశాలలో స్వదేశీ మార్కెట్ అభివృద్ధి చెందకపోవడానికి తక్కువ తలసరి ఆదాయం, జనాభా తక్కువగా ఉండడం కారణం.